ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

సోమవారం 28 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:12



## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50వ స్వర్ణోత్సవాలు

మల్లాపూర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో 50వ స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘాల నాయకులు వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మిగతా 2 లో

# రైతుల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

### - ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు.





ఎలిగేడు , సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

రైతుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు అన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్‌లో ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 137వ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మిగతా 2 లో



# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

### - రుద్రవరం ప్యాక్స్ చైర్మన్ పిల్లి కనకయ్య పిలుపు

వేములవాడ,సెప్టెంబర్,27:ప్రజాజ్యోతి.

జిల్లా కేంద్రంలో ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) చైర్మన్ పిల్లి కనకయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2 లో

ప్రజాజ్యోతి
సోమవారం 28 సెప్టెంబర్ 2026

# రైతుల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను అభినందించారు.సమావేశం ప్రారంభంలో టీవీ9, సిటీకేబుల్ పాత్రికేయ మిత్రుడు ౹ఖ రమేష్ మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

### ధరణి, 22ఏ భూములపై విమర్శలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో భూ వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ధరణి వ్యవస్థ వల్ల పేదల భూములు గల్లంతయ్యాయని, అప్పటి పాలనలో ఒక కుటుంబానికే ప్రయోజనం చేకూరిందని ఆరోపించారు.22ఏ భూముల అంశంపై కూడా ఆయన ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేశారు. 22ఏ భూముల విషయంలో వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. 22ఏ పరిధిలో 3.76 లక్షల ఎకరాల భూమి మాత్రమే ఉందని, కోటి ఎకరాలంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని హరీష్‌రావుపై ఆరోపణలు చేశారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సాగునీరు అందిన విషయంపై కూడా ఆయన ప్రతిపక్ష నేతల వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సవాల్ చేశారు. కాళేశ్వరం నీరు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వచ్చినట్లు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని వ్యాఖ్యానించారు.

### సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు సూచనలు

సూపర్ ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతంపై ప్రభావం ఉండే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అందువల్ల రైతులు నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.ఖరీఫ్ సీజన్‌లో అవసరాల మేరకు రెండు తడులకు ఎస్సారెస్పీ నీటిని అందించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు.రైతుల సమస్యలను పరిష్కరించడం, సహకార సంఘాలను బలోపేతం చేయడం, వ్యవసాయ రంగానికి అవసరమైన సహకారం అందించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు

అనంతరం ఎలిగేడు మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజా సేవలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు, రాజేశ్వర్ రెడ్డి వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు , మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్యాల రమేష్ డైరెక్టర్లు, వివిధ గ్రామ సర్పంచులు, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్ లాలపల్లి సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి, దూళికట సర్పంచ్ మారం కొమురయ్య , ర్యాకల్ దేవ్ పల్లి సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్, సిద్ది తిరుపతి, గోపు రజిత , రంగులత శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి బాపయ్య, సహకారం సంఘం సీఈవో విక్రమ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50వ స్వర్ణోత్సవాలు

మొదటిపేజీ తరువాయి




ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘాల జాతీయ ఉపాధ్యక్షులు మగ్గిడి వెంకట నరసయ్య, బాల్క మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి మేకల తుకారం, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కా కమలాకర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం 50 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం చేస్తున్న కృషిని నాయకులు గుర్తు చేసుకున్నారు. భవిష్యత్‌లో కూడా సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

మొదటిపేజీ తరువాయి

జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ముఖ్యంగా ముంపు గ్రామాల ప్రజలు, రైతులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు భాగస్వామ్యం కావాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయడం ద్వారా మన ప్రాంత సత్తాను చాటాలని, సభకు వచ్చే రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాయకులు ముందుండి సహకరించాలని పిల్లి కనకయ్య పేర్కొన్నారు.

ప్రజాజ్యోతి

సోమవారం 28 సెప్టెంబర్ 2026

# సిరిసిల్ల బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## - గ్రామగ్రామం నుంచి భారీగా తరలిరండి :

## - కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా పిలుపు

**కొనరావుపేట,సెప్టెంబర్.26(ప్రజాజ్యోతి)**

ఈ నెల 30 న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా పిలుపునిచ్చారు.ఆదివారం కొనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బహిరంగ సభ ఏర్పాట్లు, గ్రామాల వారీగా ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించడం, పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ.. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు కొనరావుపేట మండలంలోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో



పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ శ్రేణుల ఐక్యతే మన బలమని, భారీ బహిరంగ సభ విజయమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సర్పంచులు సింగం శ్రీహరి, అప్పాల నాగభూషణం, నరేశ్ నాయక్, శేఖర్ రెడ్డి, నాగరాజు, అంబటి శేఖర్, శ్రీకాంత్, తిరుపతి నాయక్, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురపాలక సంఘంలో బాపూజీ జయంతి

**చొప్పదండి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. చైర్పర్సన్ వడ్లూరి సరిత బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్పర్సన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, మాజీ మంత్రి లక్ష్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేశారని పేర్కొన్నారు. కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.




# కొలనూర్ సింగిల్ విండో చైర్మన్‌కు ఘన సన్మానం

## - అభినందనలు తెలిపిన హిందూ ఉత్సవ సమితి సభ్యులు

**కొనరావుపేట,సెప్టెంబర్.26(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ బొమ్మన భాస్కర్ ను హిందూ ఉత్సవ సమితి సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు.కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు చైర్మన్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.సింగిల్ విండో ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, రైతాంగానికి అండగా నిలువలని ప్రశంసించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపోతూ రైతుల అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హిందూ ఉత్సవ సమితి సభ్యుల ఆదరాభిమానాలు మరింత బాధ్యతను పెంచాయన్నారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు కేసరి రామచంద్రం, ఉపాధ్యక్షులు సైన్ల నాగరాజు, జనరల్ సెక్రెటరీ ఊరడి మధు, సర్పంచ్ అప్పాల నాగభూషణం, సభ్యులు కిసారి శ్రీనివాస్, అప్పల భూమయ్య, ఇల్లందుల రమేష్ ,మేకల రామచంద్రం ,సుల్తాన్ శ్రీనివాస్ ,మేకల బాబు, పండుగ భాస్కర్, వడ్లూరి లక్ష్మణ్ ,సురభి రామారావు, సైన్ల నాగభూషణం, బొమ్మన భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# బహుజన బాంధవుడు కొండా లక్ష్మణ్ బాపూజీ - బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

**చొప్పదండి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమ సారధి, బహుజన బాంధవుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ చొప్పదండిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకుని, జీవితాంతం ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పోరాడిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, బహుజనుల హక్కుల పరిరక్షణకు బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలు, విలువలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.




# మహిళల ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్ష

**ముస్తాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో ఆదివారం రోజున ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, సీసీ రమేష్, సీఏలు, గ్రామంలోని అన్ని వీవో అధ్యక్షులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్షలో పాల్గొన్నారు. మహిళల్లో విద్య, అక్షరాస్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు నిరంతర అభ్యాసం పట్ల ఆసక్తిని పెంచేందుకు ఉల్లాస్ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బంది, వీవో అధ్యక్షులు సహకరించారు.





# ఆచార్యకొండాలక్ష్మణ్,బాపూజీ గారి 111వ జయంతి


## - బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు

**వేములవాడ,సెప్టెంబర్,27:ప్రజాజ్యోతి.**

1969తెలంగాణ ఉద్యమం బాపూజీ జీవితంలో మరో కీలక అధ్యాయం ప్రత్యేక రాష్ట్ర డిమాండ్,కు మద్దతుగా బాపూజీ మంత్రి పదవికి రాజీనామ చేసిన త్యాగధనుడు. బలహీన వర్గాలు రాజ కీయంగా, ఆర్థికంగా,సామాజికంగా,విద్య,ఉపాధి,ఉద్యోగ పరం గా అభివృద్ధి చెందాలన్న లక్ష్యం తో సర్వం ధార పోసిన బాపూజీ కిజోహార్లు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, మండల్ కమీషన్ అమలుకు, బ హుజనసామాజిక న్యాయం, రాజకీయ సాధికారతకు స్వరం వినిపించిన మహానీయుడు శ్రీఆచార్యకొండాలక్ష్మణ్, బాపూజీ బడుగు బలహీవర్గాల,సబ్బండవర్గాల,అణగారిన వర్గాలఆశాజ్యోతి, స్వరాష్ట్ర సాధనకైపరితపించిన,తెలంగాణవాది,మాజీ మంత్రివర్యులు, స్వాతంత్ర్యసమరయోధులుగారి111వజయంతిసందర్భంగావారికిబీసీ సాధికారిత సంఘం ఘనంగా నివాళులు అర్పిస్తూన్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనకొరకు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు, బలహీనవర్గాలు,అణగారిన వర్గాలు,సబ్బండ వర్గా లురాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా,విద్య,ఉపాధి,ఉద్యోగపరంగాఅభివృద్ధిచెందాల నిబాపూజీతుదిశ్వాసవిడిచేంతవరకుఎంతగానోశ్రమించిప్రాణాలు విడిచారని అన్నారు.తెలంగాణరాష్ట్రప్రజలకునీళ్లు,నిధులు, నియమా కాలతో పాటు, సామాజిక న్యాయం, సమన్యాయం, ఆత్మగౌరవం కొరకు బాపూజీ ఎంతో శ్రమించారని, రోజురోజుకు అంతరించి పోతున్న కులచేతివృత్తులకు పూర్వ వైభవం రావాలని, వెనుకబడిన కులాలుగతంలో మాదిరిగాకుల వృత్తులు చేస్తూ దర్జాగా బ్రతకాలని, కులవృత్తులు సాగక ఉపాధి కరువై వలస వెళ్లే వారిని నిలుపుదల చేసివారికి ఉపాధి కల్పించుటకు బాపూజీ ఎంతో శ్రమించారని, కొండలక్ష్మణ్, బాపూజీని రాడంబరమైన జీవితాన్ని గడిపారని,



వారిఆశయాలు, ఆలోచనలు,సిద్ధాంతాలు,ఆదర్శాలు చాలా గొప్ప వని పొలాస నరేందర్అన్నారు.



# ఓటు వేయలేదని ఇంటిపై దాడి..

## - ప్రాణభయం ఉందంటున్న బాధిత కుటుంబం

## - పెద్దకల్వలలో వార్డు ఎన్నికల నేపథ్యంలో గొడవ.. పోలీసులకు ఫిర్యాదు

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:**

ఓటు వేయలేదనే కారణంతో తమపై దాడి చేసి, బెదిరింపులకు పాల్పడుతున్నారని పెద్దకల్వల గ్రామానికి చెందిన బత్తుల కుటుంబ సభ్యులు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కి చెందిన సలేంద్ర శ్రీకాంత్, సలేంద్ర వెంకటేష్ తమను అడ్డగించి కర్రలు, రాళ్లతో దాడి చేశారని తెలిపారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులు తమ గోడును వెల్లడించారు. బాధితుడు బత్తుల సది తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రెల కాడికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా సలేంద్ర శ్రీకాంత్, సలేంద్ర వెంకటేష్ తనను అడ్డగించి మొదట కర్రలతో, అనంతరం రాళ్లతో దాడి చేశారని ఆరోపించారు. వార్డు సభ్యుడిగా పోటీ చేసిన వ్యక్తికి తాము ఓటు వేయలేదని, మద్దతు ఇవ్వలేదనే కారణంతోనే తనపై దాడి చేశారని తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చి కూడా తమ కుటుంబ సభ్యులపై దాడి చేశారని ఆరోపించారు. గత ఐదారు సంవత్సరాలుగా తమ కుటుంబానికి, సలేంద్ర కుటుంబానికి మధ్య వివాదం కొనసాగుతోందని సది పేర్కొన్నారు. గతంలో తమపై తప్పుడు కేసు నమోదు చేశారని, ఆ కేసును కోర్టు కొట్టివేసిందని తెలిపారు. అప్పటి నుంచి తమపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. తమపై ఇప్పటివరకు మూడుసార్లు దాడి జరిగిందని, తన తల్లి, తమ్ముడిపై కూడా దాడి చేశారని చెప్పారు. తమ కుటుంబానికి ప్రాణభయం ఉందని, భవిష్యత్తులో తమకు ఏదైనా జరిగితే దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తున్న వారే బాధ్యత వహించాలని కోరారు.బత్తుల శంకరమ్మ మాట్లాడుతూ.. మూడు రోజుల క్రితం సలేంద్ర శ్రీకాంత్, సలేంద్ర వెంకటేష్ తమ ఇంట్లోకి చొరబడి తన భర్తతో పాటు తనపై దాడి చేశారని ఆరోపించారు. పిల్లలను కూడా బెదిరించారని, ఇంట్లోని వస్తువులను చెల్లాచెదురు చేశారని తెలిపారు. దాడి జరుగుతున్న సమయంలో పలుమార్లు పోలీసులకు ఫోన్ చేసినప్పటికీ వెంటనే సహాయం అందలేదని ఆరోపించారు.దాడికి సంబంధించిన వీడియోలు, వైద్య పరీక్షలకు సంబంధించిన పత్రాలను పోలీసులకు అందజేసినట్లు శంకరమ్మ తెలిపారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. తమ ఇంటి సమీపంలో




కొంతకాలంగా పేకాట, మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని, దీంతో రాత్రివేళ బయటకు వెళ్లేందుకు భయపడుతున్నామని ఆమె పేర్కొన్నారు. రాజకీయ అండ ఉందంటూ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయడంతో పాటు, భద్రత కల్పించాలని పోలీసులను కోరారు.

# మృతుడి కుటుంబానికి మిత్రబృందం ఆర్థిక భరోసా

## - సురేందర్ కుటుంబానికి ఈటల రాజేందర్ రూ.10 వేల సాయం..

## - మిత్రుల నుంచి రూ.46 వేల ఆర్థిక సహకారం

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

ఇటీవల మృతి చెందిన ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాటి సురేందర్ (49) కుటుంబానికి మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. గతంలో తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన సురేందర్ అకాల మరణం పట్ల ఈటల రాజేందర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సమయాభావం కారణంగా కుటుంబాన్ని నేరుగా పరామర్శించలేకపోయానని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈటల వ్యక్తిగత సహాయకుడు ఎదులాపురం నరేందర్, మాజీ సర్పంచ్ తిప్పరవేణి మొగిలి, ఉపసర్పంచ్ ఇంగిలే లక్ష్మయ్య, ఇంగిలే రమేష్, గారంపల్లి శ్రీనివాస్, అంతడుపుల సారయ్య, చిలుక వీరస్వామి, ఇంగిలే సురేష్, సానవేన శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, మేకల రామస్వామి, గారంపల్లి మురళి, లక్ష్మయ్య, సుమన్, అనిల్, ఎర్రబాటి రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**సురేందర్ కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహకారం**



శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాటి సురేందర్ అకాల మరణంతో ఆయన కుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో మిత్రబృందం అండగా నిలిచింది. సురేందర్ మిత్రులంతా కలిసి రూ.46 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహకారం అందించడం పలువురి ప్రశంసలు అందుకుంది.

# మూడు దశాబ్దాల తర్వాత మిత్రుల కలయిక

## - ఆత్మీయతను పంచుకున్న పూర్వ విద్యార్థులు

**కాల్వ శ్రీరాంపూర్, సెప్టెంబర్ ప్రజా జ్యోతి 27:**

మూడు దశాబ్దాల విరామం... మారిన రూపాలు.. మారిన జీవితాలు.. కానీ చెక్కుచెదరని స్నేహబంధం. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడంతో కాల్వ శ్రీరాంపూర్‌లో సందడి నెలకొంది. మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199495లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు మూడు దశాబ్దాల తర్వాత ఒకరినొకరు కలుసుకున్న మిత్రులు ఆత్మీయంగా పలకరించుకుని, నాటి పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ జీవిత ప్రయాణంలోని అనుభవాలను పరస్పరం పంచుకుంటూ ఆప్యాయతను చాటుకున్నారు.

**ఆపదలో ఉన్న మిత్రులకు అండగా..**

చదువు పూర్తయి ఎవరి జీవితాల్లో వారు స్థిరపడినా, స్నేహబంధాన్ని మాత్రం కొనసాగించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, ఆపదలో ఉన్న మిత్రులకు



ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలవాలని నిర్ణయించారు. ఇందుకోసం కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ముందుండి నిర్వహించి విజయవంతం చేసిన గోలి శ్రీనివాస్, కే. రామచంద్రరెడ్డి, ఓడ్నాల జగన్, తోట్ల రవి, బైరి కుమార్, మధుకర్, శ్రీధర్, జనార్దన్‌రెడ్డిలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. మూడు దశాబ్దాల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ కలయిక పూర్వ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# బండెల మహేందర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో ఇటీవల మాతృవియోగానికి గురైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండెల మహేందర్‌ను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈనెల 23న మహేందర్ తల్లి బండెల లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదివారం అన్నారం గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా మహేందర్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ నాయకులు బోట్ల కిషన్, మర్రి ఓదెల యాదవ్, రామిడి తిరుమల్‌రెడ్డి, గుడాల మహేందర్, రామి లక్ష్మయ్య, రామస్వామి, సంతు అలాగే కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన

## - విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

**ఎలిగేడు , సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు, ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఎలిగేడు మండల కేంద్రంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన ప్రజా సేవలను, తెలంగాణ కోసం అందించిన సేవలను స్మరించుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల హక్కులు, తెలంగాణ ప్రయోజనాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పాట్యాల రమేష్ ఎలిగేడు మండల సర్పంచ్ కప్పల ప్రవీణ్ లాలపల సర్పంచ్ ఏలేటి వెంకట్రెడ్డి ,బురహాన్ మియాపేట సర్పంచ్ గోపు రజిత లక్ష్మారెడ్డి, గుడికట్ట సర్పంచ్ మారం కొమురయ్య, ర్యాకల్ దేవ్ పల్లి సర్పంచ్ రమాదేవి సంపత్ , రాములపల్లి సర్పంచ్ సిద్ది తిరుపతి ఎలిగేడు పద్మ పద్మశాలి సంఘం నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోర్ కంటి వెంకటేశ్వరరావు డైరెక్టర్లు లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా అక్షరాస్యతే లక్ష్యంగా ఉల్లాస్ పరీక్ష

**కొనరావుపేట,సెప్టెంబర్.26(ప్రజాజ్యోతి)**

మహిళలందరికీ అక్షరాస్యత అందించాలనే లక్ష్యంతో కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 'ఉల్లాస్' పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా,ఆధ్వర్యంలో, విఓఏ జనార్దన్ సమక్షంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలు చదవడం, రాయడం నేర్చుకోవడం ద్వారా కుటుంబ అవస రాలను స్వయంగా అర్థం చేసుకోగలుగుతారన్నారు. పిల్లల చదువులో భాగస్వాములవడంతో పాటు అక్షరాస్యతతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిక్కల నవీన్, ఆశా వర్కర్ రమ, సీఏ బాబు, రాజేశం, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్య నేర్చుకోవడానికి వయసు అడ్డంకి కాదు సర్పంచ్ ఎలుక అంజనేయులు

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఎస్.హెచ్.జీ మహిళా సభ్యులకు నిర్వహించిన అమ్మకు అక్షరమాల ఉల్లాస్ పరీక్ష కేంద్రాన్ని రేణికుంట గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ విద్య నేర్చుకోవడానికి వయసు అడ్డంకి కాదాని విద్యకు ప్రతి ఒక్కరూ అర్హులే అని అన్నారు.చదువుతో వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు, మహిళలు అక్షరాస్యులుగా మారడం ద్వారా తమ పిల్లల చదువుపై మరింత శ్రద్ధ చూపడంతో పాటు,ప్రభుత్వ పథకాలు,బ్యాంకింగ్ సేవలు, ఇతర అవసరమైన సమాచారాన్ని స్వయంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా అమ్మకు అక్షరమాల ఉల్లాస్ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు వార్డు సభ్యులు బోయిని శంకరయ్య గోనెల స్వప్న కొర్రి వంశీ, మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్ సి.సి చంద్రమౌళి సి. ఏలు మేడిశెట్టి శ్రీధర్ ఎలుక లక్ష్మిచెక్కబండి శ్రీలత,ఎస్‌హెచ్‌జీ మహిళా సభ్యులు, పరీక్ష నిర్వాహకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ బాలికల కబడ్డీ జట్టు ఎంపికలు

**వేములవాడ,సెప్టెంబర్,27: ప్ర జాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జూనియర్ బాలికల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు ఈ నెల 29న నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సింగారపు తిరుపతి తెలిపారు. వేములవాడ కాలేజీ గ్రౌండ్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ఎంపిక ట్రయల్స్ ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు చెందిన అర్హత కలిగిన బాలికలు ఈ ఎంపికల్లో పాల్గొనాలని సూచించారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడా కారిణులు 65 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని, 2006 నవంబర్ 5న లేదా ఆ తర్వాత జన్మించినవారై ఉండాలని తెలిపారు.కబడ్డీపై ఆసక్తి కలిగిన ప్రతిభావంతులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి, జాయింట్ సెక్రటరీ సోమినేని బాలు, సురేష్, నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 30న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి

## కాంగ్రెస్,పార్టీజిల్లాఉపాధ్యక్షుడుకూరగాయల.కొమురయ్య

**వేములవాడ,సెప్టెంబర్,27:ప్రజాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.సిరిసిల్ల జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కొమురయ్య తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనతో జిల్లాకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, సిరిసిల్లతో పాటు వేములవాడ ప్రాంత అభివృద్ధికి మరిన్ని నిధులు, ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.వేములవాడ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొమురయ్య తెలిపారు. ముఖ్యంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, రహదారులు, బ్రిడ్జిలు, డ్రైనేజీ, భక్తులకు సౌకర్యాల కల్పన వంటి రంగాల్లో వందల కోట్ల రూపాయల విలువైన పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సుమారు రూ.250 కోట్ల మేర నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని, తాజాగా రూ.99.40 కోట్ల పనులకు కూడా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వేములవాడను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంతో పాటు పట్టణ మౌలిక వసతులను బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కొమురయ్య అన్నారు. మూలవాగుపై మూడో బ్రిడ్జి, రహదారుల అభివృద్ధి, పట్టణంలోని వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులు కూడా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా సిరిసిల్ల చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడం, నేతన్నలకు ఉపాధి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతుల సంక్షేమం, విద్య,



వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రజల్లో ఎన్నో ఆశలు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు జరుగుతోందని, సంక్షేమంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కొమురయ్య తెలిపారు.ఈ నెల 30న సిరిసిల్లలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వేములవాడ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కూరగాయల కొమురయ్య పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో హాజరై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఐక్యతను చాటాలని ఆయన కోరారు.

# ధర్మారంలో ఐదుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

## లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**కొనరావుపేట,సెప్టెంబర్.27(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ఈ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో లబ్ధిదారులకు అందజేశారు.గంగుల లక్ష్మీరాజం రూ.28,500, కొమ్ము ఆగయ్య రూ.47,500, ఊరడి రేఖ రూ.30 వేలు ఊరడి విశ్వక్ రూ.25 వేలు ముడికే లక్ష్మి రూ.17,వేలు చొప్పున చెక్కులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపాక దేవరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగళ వెంకన్న, ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అతికం శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ జాగిడి బాపురెడ్డి, నాయకులు గంగుల ఎల్లయ్య, కొమ్ము శేఖర్, గంగుల శ్రీనివాస్, కీసరి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.





# చదువుకున్న అమ్మే కుటుంబానికి వెలుగు - నిమ్మపల్లిలో అక్షరమాల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం

**కోనరావుపేట,సెప్టెంబర్.28(ప్రజాజ్యోతి)**

నిరక్షరాస్యులైన అమ్మలకు అక్షరమాల కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం అన్నారు.ఆదివారం నిమ్మ పల్లి గ్రామంలో నిర్వహించిన అమ్మకు అక్షరమాల కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళలకు అక్షర జ్ఞానం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయ మన్నారు. గ్రామాలు, పల్లెల్లో మహిళా సమాఖ్య, సెర్ప్ పొదుపు సంఘాల్లోని మహిళా సభ్యుల్లో ఎక్కువ మంది నిరక్షరాస్యులే ఉన్నారని, వారికి బ్యాంకు లావాదేవీలు, సంతకం చేయడం, గ్రూపులో లోన్లు, తీర్మానాలు చేయడానికి అక్షర జ్ఞానం అవసరమని తెలిపారు. మండలంలోని సెర్ప్ అధికారులు, గ్రామాల విఓఏలు, సీఏల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నారని, మండలంలో సుమారు 1500 మంది నిరక్షరాస్యులు ఉండగా దాదాపు అందరికీ చదువు నేర్పిస్తున్నారని అధికారులు తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరి స్వప్న నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు దర్ర రవి యాదవ్, అధికారి అమరం జనార్దన్ రెడ్డి, సీఏలు జ్యోష్ణ, రేఖ తదితరులు పాల్గొన్నారు.



# నగరం నడిబొడ్డున సింగరేణి స్థలం కబ్జా?

## - కోటి విలువ చేసే భూమిలో ప్రహరీ..

## - సింగరేణి అధికారుల తీరుపై అనుమానాలు

**రామగిరి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**

సింగరేణి సంస్థకు చెందిన స్థలం కళ్లముందే కబ్జాకు గురవుతుంటే అధికారులు ఏం జేస్తున్నారంటూ సెంటినరీ కాలనీలో స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆర్‌జీ–3 ఏరియా పరిధిలోని వకీల్‌పల్లి ఫ్లాట్ల దగ్గర, చర్చి పక్కన ఉన్న సింగరేణి స్థలంలో రాత్రికి రాత్రే ప్రహరీ గోడ కట్టారంటూ సోషల్ మీడియాలో సమాచారం చక్కర్లు కొడుతోంది. ఈ స్థలం దాదాపు కోటి రూపాయల దాకా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. సింగరేణి అధికారులు మారుమూల ప్రాంతాల్లో ఉన్న భూములకు కూడా ఫెన్సింగ్ జేసి కాపాడుకుంటుంటే.. క్వార్టర్లకు ఇంత దగ్గర్లో ఉన్న భూమికి మాత్రం రక్షణ లేకపోవడమేంటని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు. అసలు ఇక్కడ ప్రహరీ కడ్తుంటే ఎస్టేట్ అధికారులకు కనిపించలేదా? కనిపిస్తే పట్టించుకోలేదా? అన్న అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో ఎస్టేట్ అధికారి ఐలయ్య పాత్రపైనా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికే ఎస్టేట్ విభాగం పనితీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఇప్పుడు కోట్ల విలువ చేసే సింగరేణి భూమి కబ్జాకు గురైందంటూ ప్రచారం జరుగుతుండటంతో.. ఈ విషయం మీద పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలనే డిమాండ్ పెరుగుతోంది. భూమి నిజంగా సింగరేణిదేనా? ప్రహరీ కట్టడానికి ఎవరు అనుమతి ఇచ్చారు? అసలు నిర్మాణం ఎప్పుడు జరిగింది? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. కబ్జా నిజమేనని తేలితే వెంటనే భూమిని సింగరేణి ఆధీనంలోకి తీసుకుని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, సింగరేణి కార్మికులు, డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి భూములంటే సంస్థ ఆస్తులే కాదు.. ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కార్మికుల ఆస్తులు కూడా. అలాంటి భూముల విషయంలో నిర్లక్ష్యం జరగకుండా యాజమాన్యం వెంటనే స్పందించి నిజానిజాలు బయటపెట్టాలని కోరుతున్నారు.



## పత్తిపాకలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ధర్మారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా లంక లక్ష్మీ నర్సయ్యను ఎన్నుకున్నారు. ఉపాధ్య క్షులుగా ఎదుల్ల లచ్చయ్య, చిలుక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏదుల్ల రవికుమార్, కోశాధికారిగా ఎల్మ దాసరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా బత్తిని ఆంజనేయులు, మోదుంపెల్లి ఆంజనేయులు,ప్రచార కార్యదర్శిగా సుంకే రాజేందర్ను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా చిలుక రాజు కుమార్,లంక వేణు కుమార్,ఏదుల్ల ప్రసాద్, కాంపెల్లి వేణు కుమార్, కాంపెల్లి గంగయ్య,నాగెల్లి చంద్రయ్య,ఏదుల్లా బాబు, జిల్లెల్ల నరేష్,ఏదుల్ల అంజయ్య,ఎదుల్ల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సంఘం అభివృద్ధికి,యువత సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.



## దాతలసహకారంతోపేదలకునిరంతరఅన్నదానసేవలు

## మైవేములవాడట్రస్టునిర్వాహకులు మధు మహేష్

**వేములవాడ,సెప్టెంబర్,27:ప్రజాజ్యోతి.**



ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1996 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆది వారం రోజున టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు... నేటిఅన్నాదాత లుగా అమెరికాలో ఈరోజు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న చిరంజీవి ఓన్లీ అలోక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాతయ్యలు అమ్మమ్మలు గోపు బాలరాజు పటేల్ భాగ్య దంపతులు,గోపు మల్లేశం పటేల్ రమాదేవి దంపతులు, గోపన్నగారి శివరామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మానాన్న రాములు శర్మ అనూష దంపతులు, పితృపక్షాల సందర్భంగా బుడెంగారి చంద్రయ్య గారి జ్ఞాపకార్థం వీరి మనుమలు బుడెంగారి విద్యాసాగర్ బుడెంగారి రాజు అన్నదాన శాశ్వత సభ్యులుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహాలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని పుట్టినరోజు పెళ్ళిరోజు ఇతరత్ర కార్యక్రమా లకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 9246939388కు సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ పొలాస రాజేందర్ బుడెంగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వయసుతో పని లేదు.. చదువుతోనే వెలుగు

## - సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**

వయసుతో సంబంధం లేకుండా చదువుకోవచ్చని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రత్నాపూర్ పంచాయతీ కార్యా లయంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. 15 ఏళ్ల పైబడిన వాళ్ల తమకు నచ్చిన విషయాలు నేర్చుకోవడంతో పాటు వృత్తి నైపుణ్యాలు పెంచుకునేందుకు ఉల్లాస్ మంచి అవకాశం కల్పిస్తుం దన్నారు. చదువుతో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పడతా యని, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఏ కలికోట అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతే దేశ భవిష్యత్తుకు వెన్నెముక

## - వ్యసనాలు, నిరుద్యోగం నుంచి యువతను కాపాడాలి
## - గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించాలి
## - ప్రజాస్వామ్య విలువలపై యువతలో చైతన్యం అవసరం
## - ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా పనిచేయాలి: సామాజికవేత్త శశిధర్ రెడ్డి







**వీణవంక, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి )**

నేటి యువతే రేపటి భారతదేశానికి వెన్నెముక అని, యువశక్తిని సద్వినియోగం చేసుకున్నప్పుడే దేశం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని సామాజికవేత్త శశిధర్ రెడ్డి అన్నారు. అయితే మద్యపానం, ధూమపానం, డ్రగ్స్, ఆన్‌లైన్ జూదం వంటి వ్యసనాలతో పాటు నిరుద్యోగం, సరైన మార్గదర్శకత్వం లేకపోవడం వంటి సమస్యలు యువత భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

### వ్యసనాల బారిన పడుతున్న యువత

యువతలో పెరుగుతున్న దుర్వ్యసనాలు ఆందోళన కలిగించే అంశమని శశిధర్ రెడ్డి అన్నారు. చిన్న వయసులోనే వ్యసనాలకు అలవాటు పడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు కుటుంబాలు కూడా ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వ్యసనాల నివారణకు అవగాహన కార్యక్రమాలతో పాటు కౌన్సిలింగ్, పునరావాస సేవలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

### గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ

గ్రామీణ ప్రాంతాల్లో విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కారం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం వంటి జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలని అన్నారు. మార్కులకే పరిమితం కాకుండా పిల్లల ప్రవర్తన, విలువలు, సామాజిక బాధ్యతలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు.

### రాజకీయ చైతన్యం పెరగాలి

యువత రాజకీయాల్లో కేవలం ఎన్నికల ప్రచారాలు, వ్యక్తిగత ప్రయోజనాలకు పరిమితం కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని శశిధర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలు, అభివృద్ధి, ప్రజాసేవ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రశ్నించే గొంతుకగా యువత ఎదగాలని ఆయన పేర్కొన్నారు.

### యువత కోసం ఎన్జీవోల చొరవ

యువతలో మార్పు తీసుకురావడంలో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించాలని శశిధర్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ మురికివాడల్లో వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సులు, వీధి నాటకాలు, కౌన్సిలింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలను ఎదుర్కొంటున్న యువతకు మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు అవసరమైన వారికి పునరావాస సదుపాయాలు కల్పించేందుకు ఎన్జీవోలు చొరవ చూపాలని అన్నారు.

### ఉపాధి, స్వయం ఉపాధికి ప్రభుత్వ ప్రోత్సాహం

యువతకు గౌరవప్రదమైన ఉపాధి, సరైన మార్గదర్శకత్వం అందించడం ప్రభుత్వాల బాధ్యత అని శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక, వృత్తి విద్యా శిక్షణను విస్తరించాలని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువత స్వయం ఉపాధి, స్టార్టప్‌లు, సూక్ష్మ పరిశ్రమలు ప్రారంభించేందుకు సులభ రుణాలు, అవసరమైన రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు.

### సమష్టి కృషితోనే బంగారు భవిత

యువతకు సరైన దిశానిర్దేశం, విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు లభిస్తే వారు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో కీలక భాగస్వాములవుతారని శశిధర్ రెడ్డి అన్నారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువశక్తిని దేశ నిర్మాణానికి వినియోగించినప్పుడే భారతదేశం సమగ్ర సామాజిక వికాసం, ఆర్థిక ప్రగతి దిశగా మరింత ముందుకు సాగుతుందని శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# టిఆర్ఎస్ సిద్ధాంతాలు నచ్చి కవితక్క పార్టీలో చేరుతున్నారు

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్:**



తెలంగాణ రక్షణ సేన అధినేత కవితక్క ఒక సంకల్పంతో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పాటుపడడం జరుగుతుందని అక్క సిద్ధాంతాలు నచ్చి టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంకెపెల్లి సుమలత శర్మ, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ అన్నారు. గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామంలో నియోజకవర్గ యువజన నాయకుడు సయ్యద్ జావిద్, గోరంటాల గ్రామ శాఖ నాయకుడు బందెల రాజు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరగగా జిల్లా అధ్యక్షులు సుమలత శర్మ, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్  కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుమలత శర్మ, మజీద్, గంభీరావుపేట నాయకులు కూర సురేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీని కవితక్క ఆవిర్భావం చేసి నాలుగు నెలలు అవుతుండగా రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది స్వచ్ఛందంగా కవితక్క ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాలకు ఆకర్షితులవ్వడం జరుగుతుందన్నారు. వాటిలో చేరిన వారందరూ కవితక్కను ముఖ్యమంత్రిగా చూడడమే మా లక్ష్యం అని చెప్పడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంకెపెల్లి సుధాకర్ శర్మ,  ముస్తాబాద్ మండల నాయకుడు మార్వాడి దేవరాజు, బైరి రాజేష్, కొర్రి రమేష్, సిద్ధూ, చరణ్, సతీష్,  నియోజకవర్గం మహిళా నాయకురాలు కదిరే రేణుక, ఆకారం పుష్పలత, ముత్తవ్వ, పద్మ లు పాల్గొన్నారు.

# చల్లూరుమల్లారెడ్డిపల్లి రోడ్డుపై ఘోర ప్రమాదం.. వ్యక్తి మృతి

**వీణవంక,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి)**

చల్లూరు నుంచి మల్లారెడ్డిపల్లికి వెళ్లే రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారెడ్డిపల్లికి చెందిన సంది రఘుపతిరెడ్డి (39), తండ్రి వెంకటరెడ్డి, రాత్రి 7 గంటల సమయంలో నడుచుకుంటూ వెళ్తుండగా ఎదురుగా అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన లారీ (టీజీ 20 ు 3542) ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రఘుపతిరెడ్డికి తలకు తీవ్రగాయాలు కావడంతో పాటు కాళ్లు, చేతులు విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సంది స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జమ్మికుంట ఆసుపత్రి మార్చురీకి తరలించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుడికి 12 ఏళ్ల కుమార్తె, 9 ఏళ్ల కుమారుడు ఉన్నారు.



# మీర్జంపేట్ గ్రామంలో మహిళా సంఘాల మహిళలకు పరీక్షలు

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్. గ్రామంలో గల. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో ఆదివారం రోజున. అమ్మకు అక్షరమాల అనే స్ఫూర్తితో మహిళా స్వశక్తి సంఘాల మహిళలకు. పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని సర్పంచ్ పోశాల శైలజ సదానందం లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిసి ఉపేంద్ర. వివోలు తదితరులు పాల్గొన్నారు.



# కారు .ద్విచక్ర వాహనం ఎదురెదురు డి ద్విచక్ర వాహన దారుడు మృతి

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్, నాంసాని పల్లెకు చెందిన. ఈరవేణి సమ్మయ్య 54 సంవత్సరాలు అనే వ్యక్తి. పెగడపల్లి గ్రామంలో గల తన కూతురు ఇంటికి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా. పెగడపల్లి నుండి నాంసాం నీపల్లె వరకు వెళ్లే రోడ్డు మధ్యలో. కారు ద్విచక్ర వాహనం ఎదురెదురు ఢీకొట్టడంతో. ద్విచక్ర వాహనంపై వస్తున్న ఈరవేణ సమ్మయ్య కు. పలుచోట్ల తీవ్ర గాయాలై మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.



# నరేందర్ మృతదేహం రప్పించేందుకు ఇండియన్ ఎంబసీకి ఎమ్మెల్యే లేఖ


## - సర్పంచ్ వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి


## - స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ,**

**సెప్టెంబర్,27:ప్రజాజ్యోతి.**

దుబాయ్‌లో మృతి చెందిన వట్టెంల గ్రామానికి చెందిన కాసారపు నరేందర్ మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావడానికి గ్రామ సర్పంచ్ రంగు వెంకటేష్ గౌడ్ చొరవ చూపారు. నరేందర్ కుటుంబ పరిస్థితిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసు కెళ్లగా.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేలా ఇండియన్ ఎంబసీకి లేఖ పంపించారు. విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ రంగు వెంకటేష్ గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ల చొరవపై గ్రామస్థులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


AADI SRINIVAS, MLA.,
Government Whip


SRINIVAS, MLA.,
...mulawada Assembly - 28
Government Whip
...angana Legislative Assembly
Telangana State

Administration Building, 3rd Floor,
Telangana Legislative Assembly,
Public Gardens, Nampally,
Hyderabad-500 004.
Ph: 9440074747, Off: 040-23236160
Email: sridvasaadivmd@gmail.com

-2-

1. Liaise with Employer & Local Authorities: Coordinate with the management of Eurotech Gas Service LLC (+971 54 710 2081) and local Dubai authorities (Police, Health Department, and Immigration) to expedite the completion of local death registration, police NOC, and consular clearances.

2. Consular & Customs Clearances: Issue the necessary No Objection Certificate (NOC) and consular documents required for international body transport without delay.

3. Repatriation Assistance: Facilitate cargo arrangements to transport the mortal remains of late Mr. Kasarapu Narender to Rajiv Gandhi International Airport (HYD), Hyderabad, Telangana, enabling the family to perform his final rites in his native village with dignity.

**LOCAL REPRESENTATIVE & FAMILY CONTACT:**
Contact Person: Mr. R. Venkatesh Goud (Sarpanch, Vattemla Village)
Mobile Number: +91 9848123400
Native Address: Vattemla Village, Telangana State, Indi
Thanking you for your prompt assistance.

Your immediate support and humanitarian empathy in expediting this case will provide immense relief to the grieving family and the people of my constituency.

Thanking you in anticipation of your prompt cooperation.

Yours sincerely,

(AADI SRINIVAS)

# చదువుకు వయసుతో సంబంధం లేదు.. ఉల్లాస్ పరీక్షతో అక్షరజ్ఞానం

**ధర్మారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి న్యూస్):**

నిరక్షరాస్య మహిళల్లో అక్షరజ్ఞానం పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఉల్లాస్' పరీక్షలు ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు.ఇందులో భాగంగా ధర్మారం గ్రామంలో మహిళా సంఘ సభ్యులు పరీక్షకు హాజరై ఉత్సాహంగా పరీక్ష రాశారు.మండలంలో మొత్తం 5,608 మంది నిరక్షరాస్య మహిళా సంఘ సభ్యులను గుర్తించగా, మొదటి విడతలో 3,099 మంది మార్చిలో పరీక్ష రాసి ఉత్తీర్ణులయ్యారు.రెండో విడతలో 2,670 మంది ఈ నెల 27న ఉల్లాస్ పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. 'అమ్మకు అక్షరమాల' పుస్తకం ద్వారా వారికి చదువు నేర్పించారు.ధర్మారం గ్రామంలో నిర్వహించిన పరీక్షలో సర్పంచ్ ధ్యాగేటి రాజేశ్వరి కూడా పాల్గొని పరీక్ష రాశారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం సర్టిఫికెట్లు అందించనుంది. పరీక్షకు హాజరైన మహిళలు అక్షరజ్ఞానం పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు, అసిస్టెంట్లు,సీసీ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కడుపునొప్పి బాధ భరించలేక క్రిమిసంహారక మందు సేవించి వృద్ధుడి ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మంగపేట గ్రామానికి చెందిన మ్యా ల రాములు 65 సంవత్సరాల వృద్ధుడు. సుమారు గత ఆరు నెలల క్రితం ఆపరేషన్ చేయించారు. అప్పటినుండి తరచూ కడుపునొప్పితో బాధపడేవాడు. కడుపునొప్పి బాధ భరించలేక. జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగాడు. అది గమనించిన కుటుంబీకులు. చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. ఆసుపత్రికి తరలిస్తుండగా. మార్గమధ్యంలో ఆదివారం రోజున మృతి చెందాడు. మృతుడు కుటుంబీకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# బీజేపీలో బుగ్గారం నేతలకు కీలక బాధ్యతలు







**బుగ్గారం సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అనుబంధ మోర్చాల్లో బుగ్గారం మండలానికి చెందిన పలువురు నాయకులకు కీలక బాధ్యతలు దక్కాయి. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా వివిధ పదవులకు నియామకాలు చేపట్టారు.బుగ్గారం గ్రామానికి చెందిన సుంకం ప్రశాంత్‌ను బీజేపీ జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్‌గా, సిరికొండ గ్రామానికి చెందిన కేతిరెడ్డి రవీందర్‌రెడ్డిని జగిత్యాల జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా కోశాధికారిగా నియమించారు.అలాగే శేకల్ల గ్రామానికి చెందిన అమర్‌సింగ్ ఠాకూర్‌ను బీజేపీ జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చా ఆఫీస్ జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ పార్టీ బాధ్యతలు అప్పగించింది.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్థానికంగా పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## నాటి స్నేహం.. నేటి అండ

### చక్రపాణి కుటుంబానికి టెన్త్ మిత్రుల రూ.50 వేల ఆపన్నహస్తం

**ఎండపల్లి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి,** చదువుకున్న నాటి స్నేహాన్ని మరువకుండా టెన్త్ క్లాస్ మిత్రులు మానవతా దృక్పథంతో అండగా నిలిచి ఆపన్నహస్తం అందించారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన  మండలం లోని గొడిశెల పేటకు చెందిన తంగళ్లపల్లి చక్రపాణి కుటుంబానికి ఆయనతో కలిసి చదువుకున్న 198384 టెన్త్ బ్యాచ్ మిత్రులు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. చక్రపాణికి ఇద్దరు కుమార్తెలు ఉండటంతో కుటుంబానికి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో మిత్రులు ఈ సహాయాన్ని అందించారు.ఈ మేరకు 21 మంది మిత్రులు తమ వంతుగా నగదును సమకూర్చి రూ.50 వేలు పోగు చేశారు. ఆదివారం గొడిశెలపేటకు వెళ్లి చక్రపాణి భార్య భవానీ, కుమార్తెలకు నగదును అందజేశారు. అనంతరం చక్రపాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మిత్రులు తోడేటి మురళి, వైద్య వెంకటేశ్వర్లు, గుర్రం నంది రెడ్డి, గంద్ర రాజేందర్‌రావు, సింహరాజు శ్రీనివాస్‌తో పాటు మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు. కాగా ఆపద సమయంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన టెన్త్ బ్యాచ్ సభ్యుల మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు.



## పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక భరోసా

**భీమారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** భీమారం మండలం రాజలింగంపేట, మోత్కురావుపేట, పసునూర్ గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కుక్కదువ్వ లక్ష్మి రూ.29 వేలు, రాజారపు నడిపి గంగారం రూ.25 వేలు, కోర్ర చిన్న గంగారం రూ.45 వేలు, రాజాం మామిడిపల్లి రూ.60 వేలు, పోతూ లావణ్య రూ.60 వేలు, నునావత్ రజిత రూ.45 వేలు, పోతాని రాజేష్ కుమార్ రూ.35 వేల విలువైన చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, సర్పంచ్ దాసరి గణేష్, ఉపసర్పంచ్ నేరెళ్ల రాజు, మాజీ సర్పంచులు దుంపెట లక్ష్మీనారాయణ, లచ్చ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**బుగ్గారం సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన కీలక పాత్రను, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పద్మశాలి మండల సంఘం అధ్యక్షుడు బండారి మహేష్, మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు బుదారపు పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు చెట్‌పెల్లి రజనర్సు, న్యాయ సలహాదారు మామిడాల శ్రీకాంత్ కుమార్, బలపెల్లి లక్ష్మణ్, బుదరపు ఇస్తారి, లక్ష్మణ్ తదితర నాయకులు, సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలి

## నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం

**బుగ్గారం సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

పాత్రికేయుల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని మండల పాత్రికేయులు నిర్ణయించారు. మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మనల్ల పోచమ్మ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం మండల పాత్రికేయుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ నిర్వహణ, పాత్రికేయుల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రస్తుత ప్రెస్‌క్లబ్ కమిటీ పదవీకాలం ముగియడంతో నూతన కమిటీ ఏర్పాటు చేయాల్సిన నేపథ్యంలో ఎన్నికల నియమ నిబంధనలు, విధివిధానాలపై చర్చించారు. నూతన కమిటీ ఏర్పాటుపై వచ్చే ఆదివారం మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహించి, తదుపరి కార్యాచరణను నిర్ణయించాలని తీర్మానించారు. నూతన కమిటీ ఎన్నికైన అనంతరం పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో ఓజ్జల రమేష్ (సాక్షి), ఆర్తి శ్రీకాంత్ (ఈనాడు), మొగిలి



సుదన్ (ఆంధ్రజ్యోతి), బుక్క ప్రవీణ్‌కుమార్ (ప్రజాజ్యోతి), నక్క చంద్రమౌళి (మనం), ఏలేశ్వరం గౌరీశంకర్ (బతుకమ్మ), కట్ట రాజేందర్ (సాక్షి డిజిటల్), మమ్మద్ అబ్దుల్ రెహమాన్ (తెలంగాణ శక్తి), పల్లెర్ల భూమయ్య (నవశక్తి), కోసరి శ్రీనివాస్ (తెలంగాణ గణం), ముత్యాల సురేష్ (వే టు న్యూస్), పల్లెర్ల వంశీ (ప్రజాదర్బార్), దొంతమల్ల సురేష్ (ప్రజాముద్ర), మేడిపల్లి గంగాధర్ (కేకే న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత పెంపే లక్ష్యంగా ఉల్లాస్ పరీక్ష

**రాయికల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొందించి, చదవడం, రాయడం, ప్రాథమిక సంఖ్యా పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు రోజువారీ జీవితంలో వాటిని వినియోగించుకునేలా చేయడమే ఉల్లాస్ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, చైర్మన్ కట్కం రవీందర్ ఆధ్వర్యంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 180 మంది హాజరై పరీక్ష రాసినట్లు మెప్మా టీఎంసీ రాధా తెలిపారు. అక్షరాస్యతతో పాటు ఆర్థిక, డిజిటల్, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ద్వారా వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల జడ్పీ హెచ్ఎస్ స్కూల్ 50 సంవత్సరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కోరుట్ల,సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి**

కాలం మారినా..కలిసిన బంధం మారదు.. స్నేహం, ప్రేమ, అనుబంధాలే జీవితానికి అసలైన సంపద అంటూ కోరుట్ల జడ్పీ హెచ్ఎస్ (కాల్వగడ్డ) పాఠశాలలో 50 సంవత్సరాల క్రితం 1977-1981 బ్యాచ్ లో 06,వ తరగతి నుండి 10,వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదర్శ ఎండి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లోని ఆదర్శ గెస్ట్ హౌస్ లో కుటుంబ సమేతంగా కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు చిన్నప్పుడు కలిసి ఆడిన ఆటపాటలు, తరగతి గదిలో జరిగిన సరదా సంఘటనలు గుర్తు చేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. చాలాకాలం తర్వాత అందరూ కలుసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. తాము చదువుకున్న సమయంలో తమ గురువు అప్పటి ప్రధానోపాధ్యాయులు కీర్తిశేషులు పోతని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తలా కొంత సొమ్ము సేకరించి క్లాస్ రూమ్ ల నిర్వహణకు వెచ్చించామని గుర్తు చేశారు. ప్రతి 02 నెలలకు ఒకసారి తాము తరచుగా కలుసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎక్కల్ దేవి రాకేష్, సత్యనారాయణ రావు, కటుకం రమేష్, గోనె జ్ఞానేశ్వర్, సోమశేఖర్, కొత్త సురేష్, చంద్రశేఖర్, గొల్లపెల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం ఘనంగా 111వ జయంతి

**మల్లాపూర్: సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి**

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను మల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో, అలాగే తెలంగాణ సాధన ఉద్యమాల్లో బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమైనదని కొనియాడారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శరత్ గౌడ్, మాట్ల సోమయ్య, ముద్దం సత్యనారాయణ, నూతిపెల్లి రాజం, పెద్దిరెడ్డి లక్ష్మణ్, పద్మశాలి జిల్లా నాయకులు సాంబరి శంకర్, మల్లాపూర్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సిరిపురం రవీందర్, సభ్యులు సిరిపురం వసంత్, ధ్యావనపల్లి నర్సయ్య, మోర సతీష్, అందె లక్ష్మీరాజం, చిప్ప లక్ష్మణ్, చెప్ప భూమయ్య, సిరిపురం లక్ష్మీరాజం, సాంబార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నరేందర్, మాధురికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

**మల్లాపూర్: సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లాపూర్ మండలానికి చెందిన సింగు నరేందర్, మాధురిలు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ వేడుకల్లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా వీరికి ఈ పురస్కారాలను ప్రదానం చేసి, ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ఉజ్వల భవిష్యత్తుకు నరేందర్, మాధురి చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ట్రస్మా మండల అధ్యక్షుడు సీబీ అనిల్ సింగ్, పలువురు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛతాహి సేవ 2026 లో భాగంగా గ్రామ పంచాయతీ భూపతిపూర్ మరియు జెడ్పిహెచ్ ఎస్ భూపతిపూర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

## " ప్లాస్టిక్‌కు నో చెప్పండి పర్యావరణాన్ని కాపాడండి "

## " మన భూపతిపూర్ మన బాధ్యత"

**రాయికల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ 2026 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు భూపతిపూర్ జిపి వద్ద ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా మార్చే లక్ష్యంతో భూపతిపూర్ గ్రామంలో జెడ్పిహేచ్ ఎస్ విద్యార్థులతో ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా తగిన విధంగా పారవేయాలని సూచిస్తున్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు, పేపర్ బ్యాగులు, పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రతి కుటుంబం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తే గ్రామాన్ని పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని నిర్వాహకులు తెలిపారు. అనే నినాదాలతో కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత భూపతిపూర్ కోసం గ్రామంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉప సర్పంచ్ మూగల సంజీవచారి కార్యదర్శి ఆదిత్య రాజ్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య తాజా మాజీ సర్పంచ్ జక్కుల



చంద్ర శేఖర్ వార్డ్ మెంబెర్ మంత్రి కొమురయ్య, సోమ రమేష్ రెడ్డి , మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, హై స్కూల్ విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మార్కెట్ యార్డును సమగ్రంగా అభివృద్ధి చేయాలి

## స్థలం సరిపోక రోడ్లపైనే ధాన్యం

## తాగునీటి వసతి, ప్రధాన గేటు నిర్మించాలి



**మల్లాపూర్: సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో స్థలం సరిపోక ప్రతి పంట సీజన్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యార్డును తక్షణమే విస్తరించి అభివృద్ధి చేయాలని రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లాపూర్ మార్కెట్ యార్డు విస్తీర్ణం చాలా చిన్నదిగా ఉండటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యార్డు ఆవరణలో మధ్యలో ఉన్న చెట్లను తొలగించి, అక్కడ ఉన్న గుంతలను మొరంతో నింపి చదును చేయాలని కోరారు. గోదాము వెనుక భాగం వరకు ఉన్న స్థలాన్ని శుభ్రపరిచి, గోడ నిర్మిస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డు నిర్మించిన నాటి నుంచి నేటి వరకు ఆ గుంతలను పూడ్చకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. యార్డులో తగినంత స్థలం లేకపోవడంతో ప్రతి సీజన్‌లో రైతులు తమ పంట ఉత్పత్తులను రోడ్లపైనే పోసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోందని వాపోయారు. మార్కెట్ కమిటీ వద్ద కోట్ల రూపాయల నిధులు ఉన్న యార్డు అభివృద్ధికి ఖర్చు చేయకపోవడం విచారకరమన్నారు. మార్కెట్ యార్డుకు ఇప్పటివరకు సరైన ప్రధాన గేటు నిర్మాణం లేదని, పంట ఉత్పత్తులను తెచ్చే అన్నదాతలకు కనీస తాగునీటి సౌకర్యం కూడా కల్పించకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్ యార్డును పూర్తిగా లెవలింగ్ చేయించి, ప్రధాన గేటును, తాగునీటి వసతిని కల్పించాలని కోరారు. అలాగే యార్డు వద్దకు వచ్చే రైతులు, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన రహదారిపై బస్ రిక్వెస్ట్ స్టాప్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉత్కంఠ బరితంగా సాగిన మెట్పల్లి కెమెరా క్లబ్ ఎన్నికలు



**మెట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

జగిత్యాల జిల్లా మెట్పల్లి కెమెరా క్లబ్ అసోసియేషన్ పట్టణ అండ్ మండల ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, కోశాధికారి పదవులకు ఎన్నికలను నిర్వహించారు. సాధారణ ఎన్నికలను పోలిన విధంగా ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో ఓటర్లకు ఇచ్చి ఓటు వేయించారు. లెక్కింపు పద్ధతి కూడా అలాగే నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా జోగ జ్ఞానేశ్వర్ ప్రధాన కార్యదర్శిగా అల్లే మనోజ్ ఉపాధ్యక్షుడిగా ఎండి అజారుద్దీన్ కోశాధికారిగా చిలువరి మహేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులు గెలిచిన అభ్యర్థులని ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను సభ్యులు శాలువాలతో సన్మానించారు.